



గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి సీతక్క

మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ప్రణాళికాబద్ధంగా ప్రగతి

- ములుగు జిల్లాలో అభివృద్ధి వెలుగులు
- త్వరలో సెంట్రల్ వర్సిటీ, వైద్య కళాశాలల్లో తరగతులు ప్రారంభం
- ప్రజారోగ్యం, మౌలిక సౌకర్యాలకు ప్రాధాన్యం
- మహిళా సాధికారతే లక్ష్యంగా కృషి
- రూ.2లక్షల రుణమాఫీతో రైతులకు భరోసా
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- తంగేడు స్టేడియంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

ములుగు, ఆగస్టు 15: జిల్లాగా ఏర్పాటై ఐదేళ్లు గడుస్తున్నా వెనుకబాటుకు గురైన ములుగును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. కొత్తమెరుగులతో ప్రగతిలో ముందుచేందుకు నూతన ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు. ములుగులోని తంగేడు స్టేడియంలో 78వ స్వాతంత్ర్య వేడుకలు గురువారం అట్టహాసంగా జరిగాయి. ప్రభుత్వం తరఫున ముఖ్య అతిథిగా పాల్గొన్న సీతక్కకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి అనంతరం ఓపెన్ టాప్ జీపుపై నుంచి ప్రజలకు అభివాదం చేశారు. ఇద్దరు స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలనుద్దేశించి సీతక్క ప్రసంగించారు. సమ్మక్క, సారక్క జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం కోసం 337 ఎకరాల భూమి కేటాయింపు జరిగిందన్నారు. ఈనెలలో అడ్మిషన్లు చేపట్టి వచ్చే నెలలో మొదటి బ్యాచ్ తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో కౌన్సెలింగ్ తర్వాత సెప్టెంబరులో ఎంబీబీఎస్ మొదటి ఏడాది తరగతులు నిర్వహించడానికి బోధన విభాగాలు, అధునాతన తరగతి గదులు, ల్యాబ్, లైబ్రరీ, విద్యార్థులకు వసతి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ మారుమూల గ్రామాలకు మెరుగైన వైద్యసేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. రాష్ట్రంలోనే మొదటిసారిగా తాడ్వాయి మండలం పోచాపూర్‌లో, వాజేడు మండలం ఎడ్జర్లపల్లిలో కంటేనర్ ఆస్పత్రులను ఏర్పాటు చేశామన్నారు. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరను రూ.110కోట్లతో విజయవంతంగా జరిపించామని చెప్పారు.

విజయవంతంగా సంక్షేమ పథకాలు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో జిల్లాలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలుచేయడం జరుగుతోందని సీతక్క తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే అమలుచేసిన మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లాలో 46,66,852 మంది మహిళలు ఉచితంగా బస్సులలో ప్రయాణించారని తెలిపారు. ములుగులో రూ.2కోట్లతో మంగపేటలో రూ.52 లక్షలో నూతన బస్టాండ్లు, ఏటూరునాగారంలో రూ.4.5కోట్లతో బస్‌డిపోను నిర్మించనున్నట్టు పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఇప్పటివరకు 3,021 మందికి రూ.6.28 కోట్లను ఖర్చుచేసి కార్పొరేట్ వైద్యం అందించామన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవడంతోపాటు ఇంటింటికీ జ్వర సర్వేను కొనసాగిస్తున్నామని తెలిపారు. 37,478గృహాలకు గృహజ్యోతి పథకం కింద జీరో ఉచితంగా విద్యుత్‌ను సరఫరా చేశామని, ఇందు కోసం రూ.5.77కోట్లు ఖర్చుచేశామన్నారు. 71,768 గ్యాస్ సిలిండర్లను రూ.500కే అందించామన్నారు. మహిళల ఆర్థిక పరిపుష్టి కోసం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటుచేసి స్వయం ఉపాధి కల్పిస్తున్నామన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలతో త్వరలోనే ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తామని తెలిపారు. తొలిసారిగా స్కూల్ యూనిఫారాలు తయారుచేసే బాధ్యతను మహిళలకు అప్పగించామన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రైతులకు రూ.2లక్షల వరకు పంటరు ణాలను ఒకేసారి మాఫీ చేశామన్నారు. మొదటి, రెండు విడతలలో 19,644 మంది రైతులకు రూ.137.41 కోట్ల రుణాన్ని మాఫీ చేసినట్లు తెలిపారు. మూడో విడతలో రూ.2లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని మంత్రి చెప్పారు. గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ 44 రోడ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 171చోట్ల సీసీరోడ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. రూ.300 కోట్లతో 163జాతీయరహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. లక్నవరం ఆయకట్టు స్థిరీకరణ కోసం రూ.14.53కోట్లను మంజూరు చేశామన్నారు. మొదటి విడతలో 60అంగన్‌వాడీ కేంద్రాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దామన్నారు. 92మినీ అంగన్‌వాడీలను అప్‌గ్రేడ్ చేశామని, టీచర్లకు పదోన్నతలు కల్పించామన్నారు. రూ.1.35 కోట్లతో బాలసదనం నిర్మిస్తున్నామని తెలిపారు. 640 అంగన్‌వాడీ కేంద్రాల కు ప్రీస్కూల్ కిట్లు, 60 కేంద్రాలకు ఫర్నీచర్ అందించామన్నారు. ధరణి పోర్టల్ ద్వారా 11,584 దరఖాస్తులు రాగా 10,961 పరిష్కరించామన్నారు. జిల్లాకు 3,790 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ 859 ఎకరాలకు రూ.32.55 లక్షల సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. వెంకటాపురం మండలానికి నూతన ఇంటర్మీడియెట్ కళాశాలను మంజూరు చేశామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా రూ.8.42కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు.

స్టాళ్లను పరిశీలించిన మంత్రి

వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను మంత్రి సీతక్క పరిశీలించారు. రెండో విడతలో రుణమాఫీ పొందిన రైతులకు చెక్కులు అందించారు. ఎన్ఐటీ, ఐఐటీలలో సీట్లు సాధించిన విద్యార్థులకు ల్యాప్ టాప్‌లు, ఆర్థిక సాయం అందజేసిన సీతక్క గట్టమ్మ జిల్లా మహిళా సమాఖ్యకు రూ.5కోట్ల బ్యాంకు లింకేజీ రుణాన్ని అందజేశారు. విధినిర్వహణలో ఉత్తమ సేవలందించిన 190మంది ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ టీఎస్.దివాకర, ఎస్పీ శబరీశ్, ఓఎస్డీ గీతే మహేష్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, డీఎఫ్‌వో రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు శ్రీజ, మహేందర్‌జీ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ములుగులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సీతక్క



ప్రసంగిస్తున్న పాదెం వీరయ్య



భూపాలపల్లిలో జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం వందనం చేస్తున్న రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పాదెం వీరయ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- అభయహస్తం హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు
- రైతు కష్టం తెలిసిన నేత సీఎం రేవంత్‌రెడ్డి
- రుణమాఫీతో అన్నదాతకు బాసట
- మహిళల స్వావలంబనపై ప్రత్యేక దృష్టి
- రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పాదెం వీరయ్య
- భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

కృష్ణకాలనీ (భూపాలపల్లి), ఆగస్టు 15: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య అన్నారు. 78వ స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో గురువారం నిర్వహించిన అధికారిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీరయ్య హాజరయ్యారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి పాల్గొన్న ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసులగౌరవ వందనం స్వీకరించారు. అనంతరంకలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్‌ఖరేతో కలిసి పోలీస్ ప్రత్యేక వాహనంలో పరేడ్‌ను తిలకించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే హామీల అమలుకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రజలకు ఇచ్చిన అభయహస్తం హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని రైతాంగాన్ని అన్ని విధాలుగా వెన్నుదన్నుగా నిలుస్తున్నామన్నారు. సాగు కష్టం తెలిసిన సీఎం రేవంత్‌రెడ్డి దేశంలోనే ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. దీంతో జిల్లాలోని 25,256 మంది రైతులకు రూ.194.56 కోట్లు వెచ్చించినట్టు చెప్పారు. 88,745 మంది రైతులకు బీమాను వర్తింపజేశారన్నారు. అకాల మరణం పొందితే రూ5 లక్షలు ఇస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు 316 316 మందికి రూ.15 కోట్ల 85 లక్షలు పరిహారం అందించినట్లు తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా 13 రకాల ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈ పథకం ద్వారా 14,561 మందికి ఉపాధి కల్పన లక్ష్యంతో 4,877 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 54 లక్షల మంది మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారన్నారు. వీరికి రూ.27 కోట్ల 5 లక్షలు లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. జిల్లాలో ఇక 500కే గ్యాస్ పథకంతో 60,432 మందికి లబ్ధి చేకూరిందన్నారు. ఇప్పటి వరకు 86,635 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.



చారిత్రాత్మక పథకం గృహజ్యోతి

యావత్ దేశంలోనే ఎక్కడాలేని తెలంగాణలో చారిత్రాత్మకంగా గృహజ్యోతి పథకం అమలవుతోందని పొదెం వీరయ్య అన్నారు. దీని ద్వారా జిల్లాలో 49,251 మందికి రూ.కోటి 66 లక్షల సబ్సిడీ అందుతోందన్నారు. 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నామని, 43,969 వ్యవయానికి ఉచిత కనెక్షన్లు ఇచ్చినట్లు వివరించారు. వ్యవసాయానికి నిరంతరం విద్యుత్‌కు రూ.18 కోట్ల 75 లక్షలు

మిగతా 8వ పేజీలో...

వైద్య సేవలు అందించాలి

- సమీక్ష సమావేశంలో కలెక్టర్ దివాకర

ములుగు కలెక్టరేట్, ఆగస్టు 15: జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని కలెక్టర్ టీఎస్.దివాకర అన్నారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గురువారం ఆస్పత్రి ఆవరణలో ఆయన సూపరింటెండెంట్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం వైరల్ జ్వరాలతో ఆస్పత్రిలో ఎంతమంది వ్యాధిగ్రస్థులు ఉన్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. డయాగ్నస్టిక్ హబ్ ద్వారా రోగులకు నిర్వహిస్తున్న వివిధ రకాల వైద్యపరీక్షల అంశంపై ఆరా తీశారు. డెంగీ, మలేరియా తదితర విషజ్వరాల బారిన పడిన రోగులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రత్యేక వైద్యసేవలు అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విషసర్పాలకాటు, కుక్కకాటుకు కావాల్సిన వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గర్భిణులకు మెరుగైన వైద్యసేవలలు అందించాలని, వందశాతం ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్ జరగాలని, సకాలంలో టీకాలు అందించాలని సూచించారు. అనంతరం క్యాజువాలిటీ , ప్రసూతివార్డు, లేబర్‌రూం, ప్లేట్‌లెట్ మిషన్, ఐసీయూ, జనరల్‌వార్డుల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసమావేశంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌లాల్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి అధికారుల బదిలీ

కాకతీయఖని, ఆగస్టు 15: సింగరేణి భూపాలపల్లిలోని వివిధ గనుల్లో పనిచేస్తున్న పలువురు అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కేటీకే-1వ గనిలో అడిషినల్ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న శంభునాథ్‌పాండేను ఆర్జీ-3కి బదిలీ చేశారు. కేటీకే-1వ గని అడిషినల్ మేనేజర్ చంద్రశేఖర్‌రావును జీడీకే-11 గనికి, అండర్ మేనేజర్‌గా పనిచేస్తున్న సయ్యద్ అయాజుల్లాను ఏఎల్‌పీకి ట్రాన్స్‌ఫర్ చేశారు. కేటీకే-5వ గని అడిషినల్ మేనేజర్ మనోజ్‌కుమార్‌ను భూపాలపల్లి ఏరియా కేటీకే-1వ గనికి బదిలీ చేశారు. అదే గనిలో సీనియర్ అండర్ మేనేజర్‌గా పనిచేస్తున్న లోకేష్ జేవీఆర్ ఓసీ, కొత్తగూడెం బదిలీ అయ్యారు.

విషజ్వరంతో బాలింత మృతి

వాజేడు, ఆగస్టు 15: విష జ్వరంతో బాలింత మృతిచెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొంగాలకు చెందిన మొడెం ప్రసాద్ భార్య లక్ష్మి(27) నిండు గర్భిణి కాగా తీవ్ర జ్వరం బారిన పడింది. దీంతో మొదట ఆమెను వాజేడు పీహెచ్‌సీకి తీసుకెళ్లారు. అక్కడ తగ్గకపోవడంతో ఏటూరునాగారం సామాజిక వైద్యశాలకు తరలించి నాలుగు రోజుల పాటు చికిత్సను అందించారు. అయినా జ్వరం అదుపులోకి రాకపోవడంతో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి, ఆ తర్వాత భద్రాచలంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఇదే క్రమంలో ఆపరేషన్ ద్వారా లక్ష్మి పాపకు జన్మనిచ్చింది. ఆ తర్వాత ఆమె పరిస్థితి విషమంగా మారింది. గురువారం మధ్యాహ్నం చికిత్స పొందుతూ మృతిచెందింది.

అటవీ భూమి ఆక్రమణ కేసులో ఇద్దరి అరెస్టు

కాకతీయఖని, ఆగస్టు 15: అటవీ భూమిని ఆక్రమించేందుకు చెట్లను నరుకుతున్న కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు భూపాలపల్లి జిల్లా అటవీశాఖ అధికారి వసంత గురువారం తెలిపారు. భూపాలపల్లి మండలం నాగారం గ్రామానికి చెందిన నరేందర్ రాంపూర్ నార్త్-4 బీట్‌లోని రక్షిత అటవీ ప్రాతంలో పవర్ సా మిషన్‌తో బుధవారం చెట్లను నరుకుతుండగా అతడిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. భూపాలపల్లి రేంజ్ అధికారి కార్యాలయంలో రేంజర్ నరేష్ బస్వ అతడిని విచారించగా సింగరేణిలో పనిచేస్తున్న రఘోత్తంరెడ్డి తనకు డబ్బులిచ్చి ఈ పని చేయిస్తున్నట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. రఘోత్తంరెడ్డిని పిలిపించి విచారించగా మధ్యవర్తుల ద్వారా అటవీ భూమిని కొనుగోలు చేసినట్లు అంగీకరించారని పేర్కొన్నారు. వీరిపై ఫారెస్ట్ కన్జర్వేటీవ్ యాక్ట్ 1967, బయో డైవర్సిటీ యాక్ట్ 2002, ఇతర సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరిని శుక్రవారం కోర్టులో హాజరు పరుస్తున్నట్లు పేర్కొన్నారు.



నిందితుల అరెస్టును చూపుతున్న అటవీ శాఖ అధికారులు

విజిలెన్స్‌లు.. విచారణలు..

- కేయూలో అవినీతి, అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి
- మాజీ వీసీలపై విజిలెన్స్ విచారణకు ఆదేశం
- ఉద్యోగుల రెగ్యులరైజ్‌పై మాజీ వీసీ వెంకటరత్నంకు నోటీసులు
- ఇప్పటికే మాజీ వీసీ రమేష్‌పై వెల్లువెత్తిన ఆరోపణలు
- తాజాగా రిజిస్ట్రార్ మల్లారెడ్డి అర్హతలపైనా విచారణ
- వరుస సంఘటనలతో మసకబారుతున్న వర్సిటీ ప్రతిష్ట

7లో



రుచి లేని ఆహారం ఎలా తినాలి?

● కాకతీయ యూనివర్సిటీ మెస్ వద్ద విద్యార్థుల ఆందోళన ● రిజిస్ట్రార్ మల్లారెడ్డితో వాగ్వాదం

కేయూక్యాంపస్, ఆగస్టు 15: కాకతీయ యూనివర్సిటీ మెస్‌లో రుచి లేని ఆహారాన్ని పెడుతున్నారని ఆరోపిస్తూ గురువారం కామన్ మెస్ ఎదుట విద్యార్థులు ఆందోళనకు దిగారు. వర్సిటీ ఉన్నతాధికారులకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సెక్రటరీ మంద శ్రీకాంత్ నేతృత్వంలో బైఠాయించి నిరసన చేశారు. వంట పాత్రలు, ఖాళీ ప్లేట్లు, మెస్ డబ్బాలతో కామన్ మెస్ నుంచి వర్సిటీ మొదటి గేటు వరకు ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ.. 10 రోజుల కిందటే వర్సిటీ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని విన్నవించినప్పటికీ పట్టించుకోలేదని ఆరోపించారు. ఉడకని అన్నం విద్యార్థులు తినలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.


రిజిస్ట్రార్ మల్లారెడ్డితో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ సెక్రటరీ మంద శ్రీకాంత్, తదితర విద్యార్థులు


కేయూ మెస్ వద్ద భోజనం డబ్బాలతో నిరసన చేస్తున్న విద్యార్థులు

విషయం తెలుసుకున్న రిజిస్ట్రార్ మల్లారెడ్డి, హాస్టల్స్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్‌లు విద్యార్థులను సముదాయించారు. మెస్‌లో నాణ్యత పెంపొందించేలా విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వర్సిటీ అధ్యక్షుడు పురుషోత్తం, సాయికుమార్, ఉపాధ్యక్షుడు బిరెడ్డి జస్వంత్, సహాయకార్యదర్శి పరిమిళ, కుమ్మరి శ్రీనాథ్, వివేక్, రత్నం, అఖిల్, హాతిరాం, రత్నాకర్, హరిస్పాటిల్, భరద్వాజ్, ప్రవీణ్, నాగు, కల్యాణ్, పృథ్వీరాజ్, వేణు, రాకేశ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ లారీ డ్రైవర్ మృతి

ఎల్కతుర్తి, ఆగస్టు 15: ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన మంతుర్తి అనిల్ (30)అనే లారీ డ్రైవర్ మద్యం మత్తులో పురుగుల మందు తాగగా గురువారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు. మృతుడు రెండు సంవత్సరాలుగా మద్యానికి బానిసై ఇంటి వద్దనే ఉంటున్నాడు. కాగా, ఈ నెల 10వ తేదిన అతిగా మద్యం సేవించి మద్యం మత్తులో గుర్తు తెలియని పురుగుల మందు తాగాడు. ఇంటికి వచ్చిన అనిల్ అపస్మారక స్థితిలోకి వెళ్లగా గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ అనిల్ మృతి చెందాడు. మృతుడి తండ్రి సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య శైలజ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

కొత్తపల్లి పంచాయతీలో ఎగరని జెండా

విస్మరించిన గ్రామపంచాయతీ కార్యదర్శి, ప్రత్యేకాధికారి



కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం

కొత్తగూడ, ఆగస్టు 13 : మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీలో జాతీయ జెండా ఎగరలేదు. కార్యదర్శి విస్మరించడంపై గ్రామస్థులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పంద్రాగస్టును పురస్కరించుకొని గురువారం అన్ని కార్యాలయాల్లో జాతీయ జెండాను అధికారులు ఎగురవేశారు. అయితే కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మాత్రం ఎగురవేయలేదు. ఈ సమాచారంతో జీపీ కార్యాలయం నుంచే పంచాయతీ కార్యదర్శి స్వాతికి ఫోన్‌చేసి వివరణ కోరగా, తన తల్లి అనారోగ్యంతో ఉండగా ఆస్పత్రికి వచ్చినట్టు పేర్కొన్నారు. జీపీ ఆవరణలో ఉండే పాఠశాల జెండానే గ్రామపంచాయతీ జెండాగా భావించామని, జీపీ ఖర్చులతో స్కూల్ జెండానే ఎగురవేశామని కార్యదర్శి వివరించారు. పాఠశాల ఉపాధ్యాయుడు సువర్ణపాక జగ్గారావును వివరణ కోరగా స్కూల్ ఖర్చులతోనే ఉపాధ్యాయులే ఆవిష్కరించారని పేర్కొన్నారు. కాగా, 12గంటల తర్వాత జెండాను గ్రామ ప్రత్యేకాధికారి, ఎదుళ్లపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గుమ్మడి లక్ష్మీనారాయణ ఆవిష్కరించినట్టు జీపీ కార్యదర్శి వివరించారు. ఈ విషయమై ఎంపీవో రామకృష్ణను వివరణ కోరగా, స్థానిక కార్యదర్శి సెలవులో ఉన్నారని, అయినా ప్రత్యేకాధికారి జెండావిష్కరణ చేయాలని పేర్కొన్నారు. ఎంపీడీవో రవీంద్రప్రసాద్‌ను వివరణ కోరగా కార్యదర్శికి ఎవరూ సెలవు ఇవ్వలేదన్నారు. ఇదిలా వుండగా, జాతీయ జెండాను అవమానించిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

కింద పడ్డ జాతీయ జెండా

డోర్నకల్ ఎంపీడీవో కార్యాలయంలో ఘటన


డోర్నకల్‌లో నేలవాలిన జాతీయ జెండా

డోర్నకల్, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయా జెండాకు అవమానం జరిగింది. డోర్నకల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం జాతీయ జెండాను మండల ప్రత్యేక అధికారి నర్సింహామూర్తి ఎగురవేశారు. జెండాను ఎగురవేసిన తర్వాత తాడును వదిలివేయడంతో జెండా నేలపై పడింది. రెండు సెకన్ల తర్వాత జరిగిన పొరపాటును గ్రహించిన ప్రత్యేక అధికారి నర్సింహామూర్తి, ఎంపీడీవో శ్రీనివాసరావు వెంటనే తాడును లాగి మళ్లీ జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రజలు, నాయకుల సమక్షంలోనే ఈ ఘటన చోటు చేసుకోవడంతో అందరు అవాక్కయ్యారు. జాతీయ జెండా నేలపై పడిన దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

బెల్టు షాపులపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

వరంగల్ క్రైం, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ నిబంధనల మేరకు మద్యం షాపులను బంద్ నేపథ్యంలో పలు మద్యం వ్యాపారులు బెల్టు షాపులతో ఒప్పందం చేసుకున్నారు. బుధవారం అర్ధరాత్రి తర్వాత జంట నగరాల్లోని పలు మద్యం షాపుల నుంచి రూ.లక్షల విలువచేసే మద్యాన్ని బెల్టు షాపులకు తరలించారు. గురువారం అధిక ధరలకు విక్రయించేందుకు పలువురు బెల్టుషాపుల్లో నిల్వ చేసినట్లు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వడ్డెపల్లిలో పెసరు రాజ్‌కుమార్ నివాసంలో నిల్వ ఉంచిన రూ.77వేల మద్యం, వడ్డెపల్లి ప్రాంతంలోని మరో చోట ఎం.రమాదేవి నివాసంలో రూ.50వేల మద్యం స్వాధీనం చేసుకుని ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం సుబేదారి పోలీసులకు అప్పగించారు. కాగా, మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాకరాసికుంటకు చెందిన రాజు నివాసంలో రూ.2లక్షల 86వేల మద్యం స్వాధీనం చేసుకున్నారు. రాజును విచారణ నిమిత్తం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ధృవీకరించారు.

విజిలెన్స్‌లు.. విచారణలు..

● కేయూలో అవినీతి, అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి ● ఇద్దరు మాజీ వీసీలు, రిజిస్ట్రార్ మల్లారెడ్డి అర్హతలపైనా విచారణ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

కాకతీయ యూనివర్సిటీ ప్రక్షాళనపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. అధ్యాపకుల నియామకాలలో అవినీతి, అక్రమాలతోపాటు కోట్లాది రుపాయల యూనివర్సిటీ భూముల అక్రమణలు, నిధులు దుర్వినియోగంపై ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ వీసీలపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అలాగే విద్యార్హతలపై ప్రస్తుత రిజిస్ట్రార్‌పై విచారణకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయటం కేయూలో కలకలం రేపుతోంది. మరోవైపు కేయూకు పూర్తిస్థాయి పాలక మండలి నియామకంతో పాటు వైస్ చాన్సలర్ నియామకం కోసం సెర్చ్‌కమిటీని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే ఇక్కడివరకు బాగానే ఉన్నప్పటికీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు పీహెచ్‌డీ అడ్మిషన్ల వివాదంపై ఎటూ తేల్చకపోవటంతో విద్యార్థుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.

మాజీ వీసీలపై విజిలెన్స్

2013-15లో కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్‌గా పనిచేసిన వెంకటరత్నంపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేయడం కేయూలో కలకలం రేపుతోంది. 2013లో వీసీగా ఉన్న వెంకటరత్నం అప్పటి ప్రభుత్వం అనుమతి లేకుండా కాకతీయ యూనివర్సిటీలో కనీస కాల పరిమితి కలిగిన ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయటంపై రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఫిర్యాదు చేసింది. దీంతో హైదరాబాద్ విజిలెన్స్ అధికారుల ఆదేశాల మేరకు వరంగల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు ఈనెల 12వ తేదీన మాజీ వీసీ వెంకటరత్నంకు నోటీసులు పంపించారు. ఈనెల 16వ తేదీ శుక్రవారం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసిన డాక్యుమెంట్లతో వరంగల్‌లోని విజిలెన్స్ కార్యాలయానికి రావాలని ఆ నోటీసులో సూచించారు. దీంతో పదేళ్ల కిందట రెగ్యులరైజ్ చేసిన సంఘటనకు సంబంధించి ప్రభుత్వం విజిలెన్స్‌వ విచారణకు ఆదేశాలు జారీ చేయటం కేయూలో కలకలం రేగుతోంది. అలాగే గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో వైస్‌చాన్సలర్‌గా పనిచేసిన రమేష్‌పై పలు ఆరోపణలు రావటంతో ప్రభుత్వం విచారణకు ఆదేశాలు జారీ చేసింది. మే 21న కేయూ వైస్ చాన్సలర్‌గా ఉద్యోగ విరమణ చేయనుండగా, ప్రభుత్వం మే 18వ తేదీనే రమేష్‌పై విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేయటం యూనివర్సిటీలో తీవ్ర కలకలం రేగింది.

రిజిస్ట్రార్‌పై విచారణ

కేయూ ప్రస్తుత రిజిస్ట్రార్ మల్లారెడ్డిపై ప్రభుత్వం విచారణకు ఆదేశాలు జారీ చేసింది. ప్రొఫెసర్ మల్లారెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అనుభవం, అర్హతలు లేకుండానే అసోసియేట్ ప్రొఫెసర్‌గా కేయూ నియమించిందని, అప్పటి అధికారులు నిబంధనలను ఉల్లంఘించి పదోన్నతి కల్పించారని హనుమకొండకు చెందిన కేఎన్.రెడ్డి అనే వ్యక్తి ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, ఉన్నతావిద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. రిజిస్ట్రార్‌గా మల్లారెడ్డికి ఎలాంటి టీచింగ్ అనుభవం, అర్హతలు లేవని, దీనిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు. దీనిపై విచారణ చేపట్టాలని ప్రభుత్వం కేయూ ఇన్‌చార్జి వైస్‌చాన్సలర్‌ను ఆదేశించింది. దీంతో రిజిస్ట్రార్ మల్లారెడ్డిపై వాకాటి కరుణ విచారణ చేపట్టనున్నారు. ఇలా.. వరుసగా కేయూలో అక్రమాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తుండటంతో చర్చనీయాంశంగా మారింది.

ఈసీ, వీసీ నియామకాలు, సమస్యలపై దృష్టి

కాకతీయ యూనివర్సిటీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. ప్రధానంగా కాకతీయ యూనివర్సిటీకి పూర్తిస్థాయి పాలక మండలి(ఈసీ)ని ఇటీవలే ప్రభుత్వం నియమించింది. కేయూకి ఈసీ రావటంతో పాటు ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ అధ్యక్షతన ఇటీవల హైదరాబాద్‌లో కేయూలోని సమస్యలపై ఈసీ చర్చించింది. పీహెచ్‌డీ అడ్మిషన్లను కొనసాగించాలని నిర్ణయించారు. అయితే ఈసీతో పాటు శాశ్వత వైస్‌చాన్సలర్‌ను కూడా నియమించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీని కోసం సెర్చ్ కమిటీని ఏర్పాటు చేసేందుకు ఈసీ నుంచి ఒకరిని సూచించాలని ప్రభుత్వం కోరింది. త్వరలోనే సెర్చ్ కమిటీ వేసి కేయూకి వైస్ చాన్స్‌లర్‌ను కూడా నియమించే అవకాశాలున్నాయనే చర్చ జరుగుతోంది.

విద్యార్థుల సమస్యలు

కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పీహెచ్‌డీ అడ్మిషన్లపై త్వరగా తేల్చాలని విద్యార్థులు కోరుతున్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, నాణ్యమైన భోజనం అందించాలని కోరుతున్నారు. అలాగే హాస్టళ్ల స్లాబ్‌పై నుంచి ఫ్యాన్ ఊడిపడటం, బిచ్చలు విరిగి పడటంతో విద్యార్థినులకు గాయాలయ్యాయి. ఇలాంటి సంఘనలు పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థుల కోరుతున్నారు. వీటిపై కూడా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

ఆరోపణలు ఇవీ..

- కాకతీయ యూనివర్సిటీకి కేటాయించిన భూముల్లో వందల ఎకరాల భూములు అధికారుల నిర్లక్ష్యంతో కబ్జాకోరుల్లోకి వెళ్లాయి. కేయూకు సంబంధించిన 229 సర్వే నెంబరులో కేయూ ఉద్యోగులతో పాటు మరికొంతమంది సుమారు 12ఎకరాల భూములను అక్రమంగా కబ్జా చేసి ఇళ్లు నిర్మించుకున్నారు. దీనిపై విద్యార్థులు, అధ్యాకులు ఆందోళన చేయటంతో 13మందికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.
- పీహెచ్‌డీ అడ్మిషన్లలో అక్రమాలు జరిగాయని 2023 సెప్టెంబరు నెలలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఇప్పటి వరకు పీహెచ్‌డీ అడ్మిషన్లలో జరిగిన అక్రమాలపై యూనివర్సిటీ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు.
- ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఫీజుల పేరుతో సుమారు రూ.5కోట్లు స్వాహా చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. అలాగే కేయూలో అడ్జంట్ ప్యాకల్టీ (అనుబంధ అధ్యాపకులు)ని నిబంధనలకు విరుద్ధంగా నియమించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
- సెలక్షన్ కమిటీ లేకుండా కేయూలో 2023 జనవరి 30న 12మందిని, మార్చిలో నలుగురిని కలిపి మొత్తం 16మందిని పాలక మండలి అనుబంధ అధ్యాపకులుగా నియమించటంపై విమర్శలు ఉన్నాయి.
- కేయూలో సీడ్‌మనీ పేరుతో నకిలీ పరిశోధన ప్రాజెక్టులతో రూ.20లక్షలకు పైగా నిధులు స్వాహ చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆరుగురు ప్రొఫెసర్లతో కలిసి సీడ్‌మనీ పేరుతో జరిగిన ఈ అక్రమాలపై విచారణ జరిపించాలని అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్సిటీ టీచర్ (అకుట్) బృందం డిమాండ్ చేసిన స్పందన లేదు.
- మెస్ బిల్లుల పేరుతో యూనివర్సిటీలో రూ.2.50కోట్ల స్కామ్ జరిగినట్లుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై ఫిర్యాదులు వచ్చిన గత వీసీ పట్టించుకోలేదనూ ఆరోపణలు ఉన్నాయి.
- కేయూ పరిధిలో మొత్తం 24 ఫార్మసీ కాలేజీలు ఉన్నాయి. అయితే గత విద్యాసంవత్సరం 12 కాలేజీలు డీఫార్మసీ కోర్సును ప్రవేశపెట్టేందుకు అనుమతులు కోరుతూ యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోగా, వీటిలో ఆరు ఫార్మసీకాలేజీలకు మాత్రమే అర్హత ఉండగా, మిగతా ఆరు కాలేజీలకు ఎలాంటి అనుబంధ వైద్యశాలలు లేకపోయినప్పటికీ యూనివర్సిటీ అనుమతులు ఇవ్వటం వివాదస్పదంగా మారింది.
- అసోసియేట్ ప్రొఫెసర్ల, సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతుల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి.


పెద్దతండాలో ఏర్పాటుచేసిన గిరిజన బతుకమ్మ తల్లి విగ్రహం

గిరిజన బతుకమ్మ విగ్రహం ఏర్పాటు

రాష్ట్రంలోనే తొలిసారి పెద్దతండాలో ప్రారంభం

పర్వతగిరి, ఆగస్టు 15: ఇన్నాళ్లూ బతుకమ్మతల్లి విగ్రహాలనే చూశాం. నెత్తిన బతుకమ్మతో తల్లి నడుస్తుండగా పక్కన తన కూతురిని సైతం బతుకమ్మ చేతబూని తీసుకెళ్లే విగ్రహాలున్నాయి. కానీ, గిరిజన బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు గిరిజనులు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని పెద్దతండాకు చెందిన గిరిజనులు ప్రతీఏటా తీజ్ పండుగ ఉత్సవాలను జరుపుకుంటుంటారు. దీనిలో భాగంగా గోధుమ బుట్టలను తీసుకెళ్లి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. హిందువులు బతుకమ్మలను నిమజ్జనం చేసే చోట బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఏర్పాటుచేసి అక్కడ బతుకమ్మలతో ఆడిపాడి అనంతరం నిమజ్జనం చేస్తారు. అచ్చం అదేవిధంగా బతుకమ్మ ఆడడానికి గాను పెద్దతండావాసులు గిరిజన బతుకమ్మ తల్లి వేషధారణలో ఉన్న విగ్రహాన్ని ప్రత్యేకంగా తయారుచేయించారు. గిరిజన వేషధారణలో తల్లి నెత్తిన గోధుమ బుట్ట (తీజ్)ను ఎత్తుకోగా, పక్కన కూతురు చేతో తీజ్‌బుట్టను పట్టుకుని నడుస్తున్నట్టుగా ఉంది. తండావాసులు ఏర్పాటు చేసిన విగ్రహాన్ని గురువారం ప్రారంభించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా గిరిజన బతుకమ్మ తల్లి విగ్రహం ఏర్పాటు చేయడంతో పలువురు వచ్చి ఆసక్తిగా తిలకిస్తున్నారు.

ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా వేణుగోపాల్‌గౌడ్

వడ్డెపల్లి, ఆగస్టు 15 : సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా హనమకొండ పట్టణానికి చెందిన గౌడ సామాజిక వర్గానికి చెందిన వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ నియమితులయ్యారు. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న వేణుగోపాల్‌గౌడ్ బహు జనుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారు. ఈ నెల 18న హైదరా బాద్‌లోని రవీంద్రభారతిలో తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపడుతున్న సర్దార్ సర్వాయిపాపన్న జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా వేణుగోపాల్‌గౌడ్‌కు అవకాశం లభించింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం గురువారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

మూడో విడత రుణమాఫీ విడుదల

వరంగల్ వ్యవసాయం, ఆగస్టు 15: రాష్ట్ర ప్రభుత్వం మూడో విడత రుణమాఫీ చేసింది. ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో 44.462 మంది రైతులకు రూ.735.29కోట్ల రుణం మాఫీ అయింది. కాగా, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత విడతల వారిగా రుణ మాఫీ చేస్తూ వచ్చింది. ఇప్పటికే మొదటి విడుతలో రూ.లక్ష, రెండో విడతలో లక్షన్నర వరకు రుణమాఫీ చేసింది. గురువారం చివరగా మూడో విడతలో రూ.రెండు లక్షల వరకు రుణమాఫీని ప్రకటించింది. దీంతో రాష్ట్రంలో రెండు లక్షల వరకు రుణం తీసుకున్న రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో రుణమాఫీ ఇలా..

జిల్లా	అకౌంట్లు	కుటుంబాలు	రూ.కోట్లలో
హనుమకొండ	9506	7451	రూ.122.40
వరంగల్	9378	6843	రూ.112.51
భూపాలపల్లి	7670	6258	రూ.103.75
జనగామ	11064	8759	రూ.145.33
మహబూబాబాద్	14253	11322	రూ.188.00
ములుగు	4833	3829	రూ.63.30


మహమూద్‌పట్నంలో ధరలు తగ్గడంతో పారబోసిన బెండకాయలను చూపుతున్న ఎల్లయ్య


రూ.2.25కు కిలో బెండకాయ..!

రవాణాచార్జీలు రావని చెల్కవద్దనే పారబోసిన రైతు

కేసముద్రం (మహబూబాబాద్ జిల్లా), ఆగస్టు 15: బెండకాయ సాగు చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కకపోవడంతో తన చెల్కవద్దనే పారబోసి న ఘటన గురువారం చోటు చేసుకుంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని మహమూద్‌పట్నంలో ఏశబోయిన ఎల్లయ్య ఎకరం విస్తీర్ణం లో బెండకాయ, మరో ఎకరంలో వంకాయ సాగు చేస్తున్నాడు. బెండకాయలు విక్రయించేందుకు హోల్‌సేల్ వ్యాపారికి ఫోన్‌చేయగా 22 కిలోల బస్తాను కిలో రూ.2.25ల చొప్పున రూ.50లకు అడిగాడు. దీంతో అసహనంతో రెండు క్వింటాళ్ల బెండకాయలను తనచెల్క వద్ద పారబోశాడు. అలాగే 22 కిలోల వంకాయలను రూ.220కి అడుగుతున్నారని వాపోయాడు. ఈ ధరలతో కూలీలు, రవాణా ఖర్చులు రావని చెల్కవద్దనే పారబోసినట్లు ఎల్లయ్య తెలిపాడు.

వరాలనిచ్చే తల్లీ.. 'వరలక్ష్మి..'

● నేడు సామూహిక వరలక్ష్మి వ్రతాలు
● ఇంటింటా, ఆలయాల్లో వ్రతాల ఆచరణ



వరంగల్ కల్చరల్, ఆగస్టు 15: శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతానికి మహిళలందరూ సిద్ధమయ్యారు. ఈ మేరకు నగరంలోని పలు ఆలయాల్లో ఏర్పాట్లు చేశారు. శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మి వ్రతంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మిని కొలుస్తారు. అమ్మవారి వ్రతాన్ని శ్రావణ మాసంలో వివాహమైన మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించుకుంటారు. హిందూ మహిళలు తమ సౌభాగ్యాన్ని కాపాడుకోవడానికి తగిన మార్గాన్ని ఉపదేశమించమని పార్వతి దేవి పరమ శివుడిని కోరగా వరలక్ష్మి వ్రతం గురించి పరమశివుడు వివరించగా ప్రతీ ఏడాది ముత్తైదువలం దరు ఈ వ్రతాన్ని ఆచరించుకోవాలని తెలిపాడని నానుడి. అష్టలక్ష్మి ఆరాధన ఎంతటి ఫలమిస్తుందో.. వరలక్ష్మి వత్రం చేపట్టడం కూడా అంతే ఫలాన్నిస్తుందని ధార్మిక గ్రంథాలు పేర్కొంటున్నాయి.

ఆలయాల్లో సామూహికంగా వరలక్ష్మి వ్రతాలు

శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని పౌర్ణమి ముందుగా వచ్చే శుక్రవారం రోజున సామూహికంగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహించుకోవడానికి ఎంజీఎం సెంటర్‌లోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఏర్పాట్లు చేశారు. శుక్రవారం సందర్భంగా నగరంలోని శ్రీభద్రకాళి ఆలయం, బట్టలబజార్‌లోని శ్రీవెంకటేశ్వర ఆలయం, వరంగల్ చౌరస్తాలోని గీతాభవన్, స్టేషన్‌రోడ్డులోని ఆకారపువారి గుడి, వాసవీమాత దేవాలయం, హంటర్‌రోడ్డులోని శ్రీసంతోషిమాత దేవాలయం, ములుగురోడ్‌లోని దత్తక్షేత్రంతో పాటు పలు దేవాలయాల్లో పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

పూజా సామగ్రితో సర్వం సిద్ధం

నూతన వస్త్రాలు ధరించి వ్రతానికి కావాల్సిన పూలు, పండ్లు, ప్రసాదాలు, తమలపాకులు, గాజులు, పోక కర్జూరపండ్లు, జాకెట్ ముక్కలు, కొబ్బరికాయలు, రక్షా తోరణాలు, కలశముతో ఏర్పాటు చేసుకొని మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించుకుంటారు. వ్రతం అనంతరం బంధు మిత్రులను ఇరుగు పొరుగు వారిని పసుపు కుంకుమ బొట్టు కోసం పిలిచి వాయినాలు ఇచ్చి ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం పొందుతారు.

పూలు, పండ్లకు భలే గిరాకీ..

వరలక్ష్మి వ్రతం అనగానే మొదట గుర్తుకొచ్చేది పూలు, పండ్లు, కొబ్బరికాయలు. ప్రతీ ఒక్కరు వ్రతానికి కావల్సిన పూలు, పండ్లను కొనుగోలు చేస్తారు. ఇప్పటికే పూల ధరలు అధికంగా ఉండడం.. దీనికి తోడు వరలక్ష్మి వ్రతం కావడంతో చామంతి కిలో రూ.400, గులాబీ కిలో రూ.300, లిల్లీ పూలు కిలో రూ.300, మల్లెపూలు కిలో రూ.800 అధిక ధరలు పలుకుతున్నాయి. అరటిపండ్లు కూడా డజన్‌కు రూ.60 నుంచి రూ.80 వరకు పలుకుతున్నాయి. బత్తాయి, ఆపిల్, దానిమ్మపండ్లు సీజన్ ప్రారంభం కావడంతో సైజును పట్టి విరివిగా మార్కెట్లో అందరికి అందుబాటులో ఉన్నాయి. వరలక్ష్మి వ్రతాలు కావడంతో పెద్దసంఖ్యలో మహిళలు పూజా సామగ్రి కొనుగోలుతో మార్కెట్‌లోని ప్రాంతాలు కిటకిటలాడాయి.

పంద్రాగస్టు సంబురం

కృష్ణకాలనీ (భూపాలపల్లి), ఆగస్టు 15: భూపాలపల్లి కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. కలెక్టర్ రాహుల్ శర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో పాటుఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఎస్పీ కిరణ్ ఖరే ఆవిష్కరించారు. డీఎస్పీ సంపత్‌రావుతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్‌శర్మ, జిల్లా కోర్టులో జిల్లా జడ్జి పి. నారాయణబాబు, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మంగిలాల్, రవాణా శాఖ జిల్లా కార్యాలయంలో ఇన్‌చారి అధికారి సమ్మానీ, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ రమ్యరెడ్డి, భూపాలపల్లి పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ సంపత్‌రావు, భూపాలపల్లి తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎండీపీవో కార్యాలయంలో జిల్లా పరిషత్ సీఈవో విజయలక్ష్మి, సీడీపీవో కార్యాలయంలో సీడీపీవో అవంతి తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

- భూపాలపల్లిటౌన్: స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ నాయకులు అప్పం కిషన్, బుర్ర కొమరయ్య, దేవన్, రవి, అశోక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మునిసిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి జెండాను ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి, కమిషనర్ రాజేశ్వర్, టీపీవో సునీల్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. డీఈవో కార్యాలయంలో డీఈవో రాజేందర్, విద్యుత్ జిల్లా కార్యాలయంలో ఎస్ఈ మల్చూర్‌నాయక్, టాక్సీ ఓనర్స్ అసోసియేషన్ వద్ద రడపాక రమేష్, ముంజాల రవీందర్ పాల్గొన్నారు. దాసరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు దాసరి కిరణ్ విద్యార్థులకు, యువకులకు జాతీయ జెండాలు పంపిణీ చేసి వాటిని వారి ఇంటిపై ఎగురవేయాలని పిలుపునిచ్చారు.
- ములుగు కలెక్టరేట్ : స్వాతంత్ర వేడుకల సందర్భంగా ములుగులోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి సీతక్క జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ టీఎస్.దివాకర జెండాను ఎగురవేశారు. అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, సీహెచ్.మహేందర్‌జీతో కలిసి విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు అందజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శబరీశ్ జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో జడ్జి సూర్యచంద్రకళ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జిల్లాపరిషత్ ప్రత్యేక అధికారి హోదాలో జడ్పీ కార్యాలయంపై కలెక్టర్ దివాకర జెండాను ఎగురవేశారు. ఆయా ప్రభుత్వ జిల్లా కార్యాలయాల ఆవరణలో ఆయా శాఖల విభాగాధిపతులు జాతీయ జెండాను ఎగురవేశారు. బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు, బీజేపీ కార్యాలయంపై అధ్యక్షుడు సిరికొండ బలరాం, పీఏసీఎస్ కార్యాలయం ఆవరణలో చైర్మన్ బొక్క సత్తిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.
- వెంకటాపురం(నూగూరు): తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీరాజయ్య, పోలీస్‌స్టేషన్‌లో సీఐ బండారి కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఐసీడీఎస్‌లో సీడీపీవో ముత్తమ్మ, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ చిడెం మోహన్‌రావు, వెంకటాపురం గ్రామ పంచాయతీలో కార్యదర్శి ప్రవీణ్, బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గంపా రాంబాబు, కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, సీపీఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు జాతీయ జెండాను ఎగురవేశారు. మాజీ జడ్పీటీసీ పాయం రమణ, వివిధ పార్టీల నాయకులు గార్లపాటి రవి, కొండపర్తి సీతాదేవి, పిల్లారిశెట్టి మురళి, వేల్పుల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.
- వెంకటాపూర్(రామప్ప): మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామపంచా యతీల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సతీష్, పీహెచ్‌సీలో డాక్టర్ చీర్ల శ్రీకాంత్, వెంకటాపూర్ గ్రామ పంచాయతీలో స్పెషలాఫీసర్ శ్రీనివాస్, మైనారిటీ కళాశాలలో ప్రిన్సిపాల్ వందన, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో స్పెషలాఫీసర్లు జాతీయ జెండాను ఎగురవేశారు.
- కన్నాయిగూడెం: మండలంలోని స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సలీం, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వెంకటేశ్, ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- వాజేడు: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయ, వాజేడు, పేరూరు ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యాధికారులు మహేందర్, రాహుల్, ఐటీఐలో ప్రిన్సిపాల్ శేఖర్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో వెంకటేశ్వర్లు, పీఏసీఎస్‌లో చైర్మన్ ఎగ్గడి అంజయ్య, ఎఫ్ఆర్వో కార్యాల యంలో ఎఫ్ఆర్వో చంద్రమౌళి, వాజేడు, పేరూరు పోలీస్‌స్టేషన్లలో ఎస్సైలు రుద్రారపు హరీష్, గుర్రం కృష్ణప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు.



జాతీయ జెండాకు వందనం చేస్తున్న ములుగు కలెక్టర్ దివాకర

- తాడ్వాయి: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుమనవాణి, కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, కేజీబీవీలో స్పెషలాఫీసర్ పుష్పలీల, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, ఇందిరానగర్ జడ్పీహెచ్ఎస్‌లో ఇన్‌చార్జి హెచ్ఎం శంకర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రణధీర్, ఎస్సీవాడలో యూత్ అధ్యక్షుడు మంతెన అన్వేష్‌కుమార్‌లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.
- గణపురం: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి, డీఆర్‌డీఏ పీడీ నరేష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై అశోక్, గణపురం సొసైటీలో కుమార్, చెల్పూరు సొసైటీలో గండ్ర సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ కార్యాలయంలో రేపాక రాజేందర్, బీఆర్ఎస్ కార్యాలయంలో మోతె కర్ణాకర్‌రెడ్డి, కేటీపీపీలో సీఈ సిద్దయ్య, గ్రామ పంచాయితీల్లో ప్రత్యేక అధికారులు, ఆయా సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- గోవిందరావుపేట: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సృజన్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జవహర్‌రెడ్డి, ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఎంఈవో గొంది దివాకర్ జాతీయ జెండాను ఎగురవేశారు.
- ఏటూరునాగారం: స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై తాజొద్దీన్, జీసీసీ కార్యాలయంలో డివిజనల్ మేనేజర్ జి.ప్రతాప్‌రెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అనురాధ, గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి రమాదేవి, తహసీల్దార్ జగదీశ్వర్, ఎక్కెల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వనం వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు, ప్రధాన కార్యదర్శి చౌలం శ్రీనివాస్‌రావు, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎంఈవో అనంతుల సురేందర్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో హేమలత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్‌డీవో, ఎక్సైజ్ శాఖ సీఐ రామకృష్ణ, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ రేణుక, ఐటీఐ కళాశాలలో ప్రిన్సిపల్ జగన్‌మోహన్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఎం. భగవద్గీత, సామాజిక ప్రభుత్వ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ సురేష్ కుమార్, బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహరావు, ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణ స్థలంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్, కాంగ్రెస్ మండల కార్యాలయంలో మండల అధ్యక్షుడు చిటమట రఘు తదితరులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

- టేకుమట్ల: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అనిత, పోలీస్‌స్టేసన్‌లో ఎస్సై ప్రసాద్, బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సట్ల రవి, కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి, అన్ని గ్రామాలలో ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని అవిష్కరించారు.
- కాకతీయఖని: భూపాలపల్లి పట్టణంలోని సుభాష్‌కాలనీలో గల ప్లేగ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన వేడుకలకు ఏరియా జనరల్‌మేనేజర్ హబీబ్ హుస్సేన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. గనులు, డిపార్ట్‌మెంటుల్లో, కార్మిక సంఘాల కార్యాలయాల్లో వేడుకలు జరుపుకున్నారు. ఎస్అండ్‌పీసీ, స్కౌట్ అండ్‌గైడ్, విద్యార్థులు జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. అధికారులు, కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు. భూపాలపల్లి జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సీసీఎఫ్ ప్రభాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డీఎఫ్‌వో వసంత, ఎఫ్ఆర్‌వోలు నరేష్ బస్వ, ఆసీఫ్ అలీ, తదితరులు పాల్గొన్నారు. భూపాలపల్లి ఆర్టీసీ డిపో ఆవరణలో డీఎం లక్ష్మీనారాయణ జాతీయజెండాను ఎగరవేశారు. కాకతీయఖని లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఅధ్యక్షుడు చంద్రయ్య జాతీయ జెండాను ఎగరవేశాడు.
- మహాముత్తారం: మండల ప్రజాపరిషత్, పోలీస్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం, సెర్ప్, ప్రభుత్వ ఆస్పత్రి, ప్రభుత్వ పాఠశాలలు, పీఏసీఎస్, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జాతీయజెండాను ఎగురువేశారు. బీ ఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ శాంతకుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పక్కల సడువలి, బీజేపీ మండల అధ్యక్షుడు పూర్ణచందర్, వివిధ పార్టీల నాయకులు దుర్గయ్య, రాజిరెడ్డి, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.
- మల్హర్: తాడిచర్ల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్యామ్‌సుందర్, ప్రభుత్వ కళాశాలో ప్రిన్సిపాల్ విజయదేవి, ప్రభుత్వాస్పత్రిలో వైద్యాధికారి రాజు, పీఏసీఎస్‌లో చైర్మన్ మొండయ్య, కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నరేష్, ఏకేపీలో ఏపీఎం కమల, తాడిచర్ల ఓసీపీలో వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్‌రెడ్డి, ఎస్టీ హాస్టల్‌లో వార్డెన్ వినోద్ జాతీయ జెండాను ఏగిరేశారు.



జాతీయజెండాకు వందనం చేస్తున్న సింగరేణి అధికారులు



కాటారం పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది

- మొగుళ్లపల్లి : ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషలాఫీసర్ సునీత, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునీత, పీహెచ్‌సీలో డాక్టర్ నాగరాణి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై అశోక్, ఎంజేపీ బాలుర గురుకులంలో ప్రిన్సిపాల్ శారద, పీఏసీఎస్‌లో చైర్మన్ నర్సింగరావు, కొర్కిశాల కేజీబీవీలో స్పెషలాఫీసర్ శైలజ, ఎస్సీ, బీసీ బాలురు, బాలికల హాస్టళ్లలో వార్డెన్లు శ్రీనివాస్, విక్రమ్, అరుణ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, జీపీ కార్యాలయాల్లో స్పెషలాఫీసర్లు జాతీయ జెండాను ఎగురవేశారు.
- కాటారం : ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, జీపీల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలపరిషత్ వద్ద ఎంపీడీవో బాబు, పోలీస్‌స్టేషన్‌లో సీఐ నాగార్జునరావు, తహసీల్దార్, ఎక్సైజ్, విద్యుత్ కార్యాలయాల వద్ద తహసీల్దార్ నాగరాజు, ఎస్సై కిష్టయ్య, ఏడీఈ నాగరాజు, ఏఈ మేఘనాథ్, పీఏసీఎస్ వద్ద చైర్మన్ ప్రశాంత్, ఏఎంసీ వద్ద మార్కెట్ కార్యదర్శి లా షరీఫ్, పీహెచ్‌సీలో డాక్టర్ మౌనిక, ఎంపీవో వద్ద ఏవో రామకృష్ణ, మండల సమాఖ్యలో ఏపీఎం లవకుమార్, జీపీల్లో ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, పాఠశాలల్లో హెచ్ఎంలు, కాంగ్రెస్, బీఆర్ఎస్ బీజేపీ, బీఎస్పీ కార్యాలయాల వద్ద ఆయా పార్టీల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, జోడు శ్రీనివాస్, బండం మల్లారెడ్డి, బొడ్డు రాజబాబు, మసీదు వద్ద కమిటీ అధ్యక్షుడు షేక్ అమీర్, వర్తక, ఆర్యవైశ్య సంఘంలో అధ్యక్షులు కలికోట శ్రీనివాస్, అనంతుల శ్రీనివాస్, ఆదర్శనగర్‌లో అధ్యక్షుడు ఆత్మకూరి కుమార్, ఆటో యూనియన్‌లో అధ్యక్షుడు బక్కయ్య జెండా ఎగరేసి వందనం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీవో వీరస్వామి, ఎస్సై మ్యాక అభినవ్, హెచ్ఎంలు, ప్రిన్సిపాల్స్ సునీత, శ్రీదేవి, ఉమారాణి, శైలజ, శ్రీదేవి, రవిశంకర్, రాజేందర్, పలు పార్టీల నాయకులు నాయిని శ్రీనివాస్, చీమల సందీప్, జక్కు రాకేష్, మందల లక్ష్మారెడ్డి, నవీన్‌రావు, వంశవర్ధన్‌రావు, వెంకటేశ్వర్‌రావు, లచ్చిరెడ్డి, శ్రీహరి, సడువలి, రాజేందర్, శ్రీశైలం, సంతోష్, రాజబాపు తదితరులు పాల్గొన్నారు.
- మహదేవపూర్ : తహసీల్దార్ కార్యాలయంలో డీటీ కృష్ణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ముక్తీశ్వర దేవస్థానంలో ఈవో మారుతితోపాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, పోలీస్‌స్టేషన్, గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ నర్సింగరావు ఎగురవేశారు.
- రేగొండ: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్వేతారావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సందీప్‌కుమార్, పీహెచ్‌సీలో మండల వైద్యాధికారి హిమబిందు, పశు వైద్యశాలలో డాక్టర్ మైథిలీ, బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు నర్సన్న, బీజేపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.



జెండా వందనం చేస్తున్న భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే



భూపాలపల్లి కలెక్టరేట్‌లో జెండా వందనం చేస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ

గిరిజనుల అభివృద్ధే ధ్యేయం : ఐటీడీఏ పీవో

ఏటూరునాగారం రూరల్, ఆగస్టు 15: గిరిజనులు జీవన ప్రమాణాలను పెంపొందిస్తూ వారికి విద్య, వైద్యంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధే ధ్యేయంగా సాధించే దిశగా ఐటీడీఏ కృషి చేస్తోందని పీవో చిత్రామిశ్రా అన్నారు. ఐటీడీఏ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ జెండాను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భగా గిరిజనులను ఉద్దేశించి మాట్లాడారు. నిట్, ఐఐటీలో సీట్లు సాధించిన ఐటీడీఏ పరిధిలోని నిరుపేద 26 మంది గిరిజన విద్యార్థులకు రూ. 10,68,580 ఆర్థిక సహాయం అందించినట్లు పీవో తెలిపారు. 56 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, 30 వసతి గృహాలు, 8 ప్రాథమికోన్నత పాఠశాలలు, 222 ప్రాథమిక పాఠశాలలు 29 కాలేజీ హాస్టల్స్, 2 జూనియర్ కళాశాలల ద్వారా 25,500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా గిరిజన విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా 290 మంది విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలల్లో చదివిస్తున్నట్లు తెలిపారు. 35 గిరిజన గురుకుల పాఠశాలలు, కళాశాల్లో 13,011 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా

ఐటీడీఏ పరిధిలో ఒక జిల్లా ఆస్పత్రి, మూడు సామాజిక ఆస్పత్రులు, 22 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 128 ఆరోగ్య ఉపకేంద్రాల ద్వారా గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే 139 గ్రామాలను గుర్తించి నిత్యం దోమల మందు పిచికారీతో పాటు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఎంసీహెచ్‌ఎపిడమిక్ స్కీం ద్వారా 8 బృందాలను సిద్ధం చేసి 8 మండలాల్లో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. 2024 జూలై వరకు మొత్తం 659 మెడికల్ క్యాంపులు నిర్వహించి 30,554 మందికి ఉచితంగా వైద్యసేవలు అందించామన్నారు. మారుమూల గిరిజన గ్రామాల్లో వైద్య సేవలు అందించేందుకు 10 బైక్ అంబులెన్స్‌ను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఏటూరునాగారంలోని సామాజిక వైద్యశాలలో డయాలసిస్ సెంటర్, డయాగ్నొస్టిక్ సెంటర్ ద్వారా గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.

ఎడ్యుకేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆర్టికల్ 275(ఐ) ద్వారా 1219 పనులకు రూ. 528.44 కోట్లు వ్యయంతో గిరిజన భవనాలు, ఎన్ఆర్‌హెచ్ఎం, బీటీ రోడ్లు, పాఠశాలలు, వసతి గృహాల పనులను చేపట్టినట్లు తెలిపారు. 1,055 పనులు పూర్తి కాగా రూ. 317.27 కోట్ల నిధులను విడుదల చేశామని, 104 పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. ఐటీడీఏ పరిధిలోని 117 అంగన్‌వాడీ కేంద్రాలకు నీతి అయోగ్ నిధుల ద్వారా ఒక్కొక్కటికి రూ. 3.50 లక్షల వ్యయంతో పనులు చేస్తున్నట్లు తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఎస్టీ ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా గిరిజన గ్రామాల్లో 175 రోడ్ల నిర్మాణ పనులకు రూ. 23428.50 లక్షల నిధుల మంజూరు కాగా వాటి పనులు కొనసాగుతున్నాయన్నారు. 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరానికి 6761 ట్రైకార్ యూనిట్లు మంజూరు కాగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించామన్నారు. ఇప్పటి వరకు 90 యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఎంఎస్ఎంఈ పథకం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 25యూనిట్లను మంజూరు చేసినట్టు చెప్పారు. ఇందులో 16 యూనిట్లకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గిరిజన రైతులకు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన మత్స్య పారిశ్రామిక సొసైటీలను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు 15 ఏజెన్సీ మండలాల్లో 814చెరువులు ఉండగా 101సొసైటీల రిజిస్ట్రేషన్ జరిగిందని తెలిపారు. ఈ సొసైటీలకు రూ.కోటి 70లక్షల 88వేల చేపపిల్లలను అందించామన్నారు. గిరిజన రైతుల పొలాల్లో నీటి సౌకర్య కల్పన కోసం గిరి వికాసం పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో భీంరావు, డీడీ పోచం, ఈఈ వీరభద్రం, ఎస్‌వో రాజ్‌కుమార్, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, జేడీఎం కొండల్‌రావు, పెసా కో ఆర్డినేటర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

(5వ పేజీ తరువాయి)


మంజూరు చేసినట్లు తెలిపారు. 80 అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని, అవసరం మేర కొత్తగా సబ్‌స్టేషన్లను సైతం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ఆరంభించిందని, నియోజక వర్గానికి 3,500 ఇళ్లు నిర్మించనున్నామని తెలిపారు. పేదలందరికీ మెరుగైన విద్య, వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెంట్టిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో కమిటీలు ఏర్పాటు చేసిన 265 పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పన చేపట్టినట్లు తెలిపారు. బాలికలకు మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.14 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, యునిఫామ్స్, డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీలు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూ తల్లులు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం బాసటగా ఉంటోందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచి, దీని ద్వారా జిల్లాలో 842 మందికి రూ. 1 కోటి 44 లక్షలతో ఉచితం సేవలు అందించామని అన్నారు. అలాగే జిల్లాలో వివిధ పింఛన్లకు ప్రతి నెలా రూ.13 కోట్ల 37 లక్షల వెచ్చిస్తున్నట్లు పేర్కొన్నారు. 24,262 వృద్ధాప్య, 886 చేనేత, 6,755 దివ్యాంగుల, 21,966 వితంతు, 1651 కల్లు గీత, 46 బీడి కార్మికులు, 1,226 ఒంటి మహిళలు, 38 ఫైలేరియా, 20 డయాలసిస్ బాధితులకు ఆర్థిక తోడ్పాటును ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే సన్మానించారు. ఈ వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. మహిళా శిశుసంక్షేమశాఖ, డీఆర్‌డీఏ, మెడికల్ అండ్ హెల్త్, ఉద్యానవనశాఖ, వ్యవసాయశాఖ తరుపున స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఆయా శాఖల్లో వారు అందిస్తున్న సేవలను వివరిస్తూ ప్రత్యేకంగా తమ శాఖ పనితీరును తెలియపరిచేలా స్టాల్స్ ఏర్పాటు చేశారు. డీఆర్డీవో శాఖ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత ఉద్యమంలో భాగంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఏఐటీయూసీ కేటీకే-1 పిట్ సెక్రటరీగా సదానందం

కాకతీయఖని, ఆగస్టు 15: సింగరేణి భూపాలపల్లి ఏరియా కేటీకే-1వ గని ఏఐటీయూసీ పిట్ సెక్రటరీగా ఆత్మకూరి సదానందంను నియమించారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి కొరిమి రాజ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో వేర్వేరుగా జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు.



మంత్రి సీతక్క నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ములుగు డీఎంహెచ్‌వో అప్పయ్య | విజయభాస్కర్, తహసీల్దార్ | రాంపతి, జిల్లా సివిల్‌సప్లై అధికారి | వీరభద్రం, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ



జయ్‌కుమార్, పీఆర్ ఈఈ | విజయ్ చంద్ర, డీఏవో | డా. పవన్‌కుమార్ | రాధాకుమారి, హెడ్‌నర్సు | డాక్టర్ ప్రవీణ్‌రెడ్డి, ఏరియా ఆస్పత్రి



కమలాకర్, పస్రా ఎస్సై | మాషుక్, సబార్డినేట్ | శివసాయి, ఐటీ సపోర్టర్ | శ్రీనివాస్, అ.కలెక్టర్ సీసీ | కృష్ణకాంత్, అ.కలెక్టర్ సీసీ | నాగరాజు కలెక్టర్ సీసీ

భూపాలపల్లిలో..



పొదెం వీరయ్య నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న భూపాలపల్లి ఆర్డీవో మంగిలాల్ | మల్లేష్, చిట్యాల సీఐ | అభినవ్, కాటారం ఎస్సై | పదీప్‌కుమార్, కలెక్టర్ సీసీ



రామారావు, ఎస్పీ పీఆర్వో | అవంతి, సీడీపీవో | తిరుపతి, పశుసం వర్ధక అధికారి | సుధాకర్, భూపాలపల్లి ఎస్సై | వెంకటేశ్, హోంగార్డు



శ్రీనివాస్‌రావు, డీపీఆర్వో | మధుసూదన్, డీఎంహెచ్‌వో | నరేష్, డీఆర్‌డీవో పీడీ | ఖాజామొహినొద్దీన్, కలెక్టరేట్ ఏవో | రఘుపతి, కలెక్టరేట్ ఆఫీసు సబార్డినేట్



శ్రీనివాసులు, భూపాలపల్లి తహసీల్దార్ | మహ్మద్ షఫీ, డీటీ | ఇమామ్‌బాబా, డీటీ | దేవేందర్, ఆర్ఐ | శ్రావణ్‌కుమార్, చిట్యాల ఎస్సై



తామాషారెడ్డి, పలిమెల ఎస్సై | రవళి, జూనియర్ అసిస్టెంట్ | జీవన్, అడిషనల్ కలెక్టర్ సీసీ | రాజలింగు, ఏఈ | కిరణ్, పీసీ ఇంజనీర్



స్పందన, జూ. అసిస్టెంట్ | సంధ్యారాణి, ఎస్సై | నర్సింగరావు, సివిల్ సప్లై ఆఫీసర్ | శైలజ, కోఆపరేటీవ్ ఆఫీసర్